APTEL/2015/65279

Postal Reg.No. MPM/L22/VNEWS/22-24

V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com

సంపుటి :9 సంచిక : 203 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 28-12-2022 బుధవారం పేజీలు :4 వెల : రూ.3/-

ఏ ఒక్క లబ్ధిదారుడు నష్టపోకూడదన్నదే లక్ష్యం : సీఎం జగన్

అమరావతి : ఏ ఒక్క లబ్ధిదారుడు నష్టపోకూడదన్నదే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తమది రైతులు, పేదల కష్టాలు తెలిసిన ప్రభుత్వమన్నారు. అర్హులైనప్పటికీ ఏ కారణం చేతనైనా లబ్ధి పొందని వారికి మరో అవకాశం కల్పిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 2,79,065 మందికి రూ.590.91 కోట్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం తన క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి ఖాతాల్లో జమ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హత ఉండి సంక్షేమ పథకాలు పొందని వారికి అవకాశం ఇచ్చాం. పలు సంక్షేమ పథకాల లబ్ధిదారులకు నిధులు జమ చేస్తున్నాం. అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. ఈ మాదిరిగా సంక్షేమ పథకాలు ఇవ్వడం దేశ చరిత్రలోనే లేదని సీఎం అన్నారు.

"లంచాలు, వివక్షకు తావు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. మూడున్నరేళ్లలో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో రూ.1.85 లక్షల కోట్లు జమ చేశాం. డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా మొత్తం రూ.3.30 లక్షల కోట్లు అందించాం. సంక్షేమ పథకాల అమలులో కలెక్టర్ల పాత్ర చాలా కీలకం. గత ప్రభుత్వంలో ఏ పార్టీ అని అడిగి పథకాలు ఇచ్చేవారు. లంచాలు లేకుండా గత ప్రభుత్వం ఏ పథకం ఇవ్వలేదు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు వసూళ్లకు పాల్పడ్డాయి" అని సీఎం జగన్ అన్నారు.

వంద శాతం సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

సాధ్యమైనంత వరకు పథకాలను ఎలా ఎగ్గొట్టాలనే గత పాలకుల ఆలోచనలకు పూర్తి భిన్నంగా అర్హులందరికీ వంద శాతం సంతృప్త స్థాయిలో సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలన కొనసాగుతోంది.

ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాలు అందని వారు ఆ పథకం ద్వారా లబ్ధి చేకూర్చిన నెలలోపు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే వెరిఫై చేసి ప్రభుత్వం ఏటా రెండు దఫాలు ప్రయోజనాన్ని

అందచేస్తోంది. డిసెంబర్ నుంచి మే వరకు అమలైన సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిని జూన్‌లో అందిస్తుండగా జూన్ నుంచి నవంబర్ వరకు అమలైన పథకాల ప్రయోజనాన్ని మిగిలిపోయిన అర్హులకు డిసెంబర్‌లో అందిస్తోంది.

దీంతోపాటు కొత్తగా జూన్ 22 నుంచి నవంబర్ వరకు పెన్షన్ కార్డులు, బియ్యం కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు, ఇళ్ల పట్టాలకు సంబంధించి అర్హుల వెరిఫికేషన్ ప్రస్తుతం జరుగుతోంది. ఈ నెల 30వ తేదీన తుది జాబితాను ప్రకటిస్తారు. జనవరి 1 నుంచి పెంచిన పెన్షన్‌తో పాటు అన్ని కార్డులను వలంటీర్లు ఇంటికే వచ్చి అందిస్తారు.

కొవిడ్ కట్టడికి దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్

దిల్లీ : అంతర్జాతీయంగా మరోసారి కరోనా వైరస్ విజృంభిస్తున్న వేళ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో కొవిడ్‌ను ఎదుర్కోవడంలో ప్రస్తుత సన్నద్ధతపై మాక్‌డ్రిల్స్ నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా కేంద్ర ఆరోగ్య మంత్రి మన్‌సుఖ్ మాండవీయ దిల్లీలోని సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో సన్నద్ధతను పర్యవేక్షించారు. అలాగే రాష్ట్రాల ఆరోగ్య మంత్రులు తమ దగ్గర ఆసుపత్రుల్లో వైద్య సదుపాయాలు, ఐసోలేషన్ పడకల సామర్థ్యం, ఐసీయూ, వెంటిలేటర్ పడకల లభ్యతను సమీక్షిస్తున్నారు. అందుబాటులో ఉన్న వైద్య సిబ్బందిపై దృష్టి సారించారు.

ఇదిలా ఉంటే.. ప్రస్తుత కలవరం వేళ నిన్న మాండవీయ ఐఎంఏ ప్రతినిధులు,

వైద్యులు, నిపుణులతో సమావేశం అయ్యారు. ఈ సమయంలో కొవిడ్ నియమావళని పాటించడం ఎంత ముఖ్యమో.. తప్పుడు సమాచారాన్ని అడ్డుకోవడమూ అంతే ముఖ్యమని సూచించారు. అందరూ ధ్రువీకరించిన సమాచారాన్ని మాత్రమే షేర్ చేయాలని కోరారు. రెండో బూస్టర్ డోసు పరిగణనలోకి తీసుకోవాలని ఈ సమావేశంలో నిపుణులు ప్రభుత్వానికి సూచించారు. ముఖ్యంగా ఫ్రంట్‌లైన్ వర్కర్లు, వైద్య సిబ్బందికి వీటిని అందించేలా చూడాలన్నారు.

కొవిడ్‌ను ఎదుర్కొనేందుకు అన్ని రాష్ట్రాలు చర్యలు చేపడుతున్నాయి. కొవిడ్ అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనే సన్నాహాల్లో భాగంగా దిల్లీ ప్రభుత్వం ఔషధాల కోసం ముందస్తుగా రూ.104 కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. కర్ణాటక ప్రభుత్వం మాస్క్‌ను తప్పనిసరి చేసింది. రద్దీ ప్రదేశాలకు దూరంగా ఉండాలని ప్రజలను కోరింది.

బలహీన వర్గాలకు పోలీసులు అండగా నిలవాలి

- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

- మహిళాపోలీసు అధికారులు దుర్భర పరిస్థితుల్లో ఉన్న తోటి స్త్రీలకు సాయపడాలి

- నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడంలో నారీశక్తి కీలక పాత్ర

హైదరాబాద్ : ప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారి సేవలు అమూల్యమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొనియాడారు. హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలీస్ అకాడమీకి వెళ్లిన రాష్ట్రపతి ఐపీఎస్ శిక్షణ తీసుకుంటున్న అధికారులతో సమావేశమయ్యారు. పోలీసులకు అప్రమత్తత, నిజాయితీ, సున్నితత్వం అవసరమని సూచించారు. ఇటీవల సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పీడితులు, బలహీన వర్గాలకు పోలీసులు అండగా నిలవాలని రాష్ట్రపతి ముర్ము కోరారు. ఏ విభాగంలోనైనా మహిళల భాగస్వామ్యం సత్ఫలితాలనిస్తుందని, అన్ని విభాగాల్లో వారిని ప్రోత్సహించాలని అన్నారు. "అమృతోత్సవ కాలంలో మనం నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడంలో నారీశక్తి కీలక పాత్ర పోషిస్తుంది. ఇటీవల మహిళా ఓటర్ల శాతం భారీగా పెరగడం,. భారత ప్రజాస్వామ్యం సాధించిన అతిపెద్ద విజయం. మహిళలు అన్ని

విషయాల్లో దృఢంగా మారేందుకు దేశ నాయకత్వం చర్యలు తీసుకుంటోంది. స్త్రీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం.. సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తుంది. నార్వే, స్వీడన్, డెన్మార్క్, ఇంగ్లాండ్ దేశాల్లోని పోలీసుల్లో 30శాతం మంది మహిళలే ఉంటారని, ఆ దేశాలు మానవాభివృద్ధి సూచికల్లోనూ మెరుగ్గా ఉన్నాయి. మహిళలకు సాధికారత కల్పించడం నుంచి అతివలే అభివృద్ధికి నాయకత్వం వహించే దశకు మనం త్వరగా చేరుకుంటున్నాం. కొన్ని రంగాల్లో అది ఇప్పటికే సాధ్యమైంది. నాయకత్వ స్థానాల్లో మహిళలు ఉండటం మహిళాపోలీసు అధికారులు దుర్భర పరిస్థితుల్లో ఉన్న తోటి స్త్రీలకు సాయపడాలి. అప్పుడే సమాజంలో గొప్ప మార్పు కనిపిస్తుంది" అని ద్రౌపది ముర్ము అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలీస్ అకాడమీ సందర్శన తర్వాత మిధానీ వెళ్లిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అక్కడి వైడ్‌ప్లేట్ మిల్‌ని ప్రారంభించారు. అక్కడి విశేషాలను మిధానీ సీఎండీ సంజయ్‌కుమార్ ఝా రాష్ట్రపతికి వివరించారు.

అధిక సంఖ్యలో సామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం : టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి

- పదిరోజుల దర్శనం కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం

- శ్రీవారి దర్శనానికి టోకెన్ తీసుకునే రండి

తిరుపతి : సామాన్య భక్తులకు ఎక్కువ సంఖ్యలో వైకుంఠ ద్వార దర్శనం కల్పించాలనే ఉద్దేశంతో జనవరి 2 నుండి 11వ తేదీ వరకు 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం కల్పించాలని బోర్డు నిర్ణయం తీసుకుందని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి చెప్పారు.ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన తెలిపారు.

ఈవో అనిల్ కుమార్ సింఘాల్ , జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి , అదనపు ఈవో వీరబ్రహ్మం, జేఈవో సదా భార్గవి, టీటీడీ సీవీఎస్వో నరసింహ కిషోర్ , జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి ఇతర అధికారులతో మంగళవారం సాయంత్రం తిరుమల అన్నమయ్య భవనంలో ఆయన వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై సమీక్ష జరిపారు . అనంతరం చైర్మన్ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడారు . భక్తుల సౌకర్యార్థం తిరుపతిలోని 9 ప్రాంతాల్లో దాదాపు 92 కౌంటర్ల ద్వారా. సర్వదర్శనం టోకెన్లు జారీ చేయడం జరుగుతుంది.

స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు :

జనవరి 2 నుండి 11వ తేదీ వరకు 10 రోజులకు గాను జనవరి 1వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి సర్వదర్శనం టోకెన్ల జారీ ప్రారంభిస్తాం. 10 రోజుల కోటా పూర్తయ్యేంత వరకు నిరంతరాయంగా 4 లక్షల 50 వేల టోకెన్లు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశాం . భక్తులకు త్వరిత గతిన దర్శనం చేయడం కోసం చేసిన ఈ ఏర్పాట్లను గమనించి భక్తులు టోకెన్ తీసుకున్నాకే తిరుమలకు రావాలని విజ్ఞప్తి చేసారు. తిరుపతిలో భూదేవి కాంప్లెక్స్, ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, జీవకోన జడ్పీ హైస్కూల్, విష్ణునివాసం, శ్రీనివాసం, బైరాగిపట్టెడలోని రామానాయుడు



పాఠశాల(మహాత్మాగాంధీ మున్సిపల్ హైస్కూల్), ఎమ్.ఆర్ పల్లి పోలీస్ స్టేషన్ వెనుక వైపున గల శేషాద్రి నగర్‌లోని జెడ్‌పి హైస్కూల్, గోవిందరాజ స్వామి సత్రాల వద్ద టోకెన్లు జారీ చేస్తాం. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సహకారంతో ఏర్పాట్లు చేస్తాం. ఈ టోకెన్ కేంద్రాల వద్ద భక్తుల కొరకు అన్నప్రసాదాలు, మంచినీరు, పాలు, టి, కాఫీ అందిస్తాం. తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తాం. తిరుమల స్థానికుల కోసం కౌస్తుభం విశ్రాంతి గృహంలో కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. ఉచిత టోకెన్లు పొందిన భక్తులు తిరుమలలోని కృష్ణతేజ విశ్రాంతి గృహం వద్ద రిపోర్టు చేయాలి. తిరుపతిలో 9 ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన సర్వదర్శనం కౌంటర్లకు సులువుగా వెళ్లేందుకు వీలుగా ఆయా కౌంటర్ల వద్ద క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశాం. భక్తులు సెల్‌ఫోన్ ద్వారా స్కాన్ చేసి గూగుల్ మ్యాప్స్ ద్వారా ఇతర ప్రాంతాల్లోని కౌంటర్లను గుర్తించవచ్చు. భక్తులకు సమాచారం ఇచ్చేందుకు గాను చెర్లోపల్లి జంక్షన్, తిరుచానూరు వద్ద పూడి రోడ్డు, నవజీవన్ ఆసుపత్రి వెనుక హైవే వద్ద తగినంత మంది సిబ్బందిని ఏర్పాటు చేస్తాం. ఈ ప్రాంతాల్లో కూడా సమీపంలోని సర్వదర్శనం కౌంటర్ల క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేస్తాం.

రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు :

- జనవరి 1, 2 నుండి 11వ తేదీ వరకు కలిపి మొత్తం 2.05 లక్షల టికెట్లు విడుదల చేశాం.

శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్లు :

జనవరి 2 నుండి 11వ తేదీ వరకు రోజుకు 2 వేలు చొప్పున దర్శన టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేశాం. వీరికి కూడా మహాలఘు దర్శనం ఉంటుంది.

టికెట్ల లభ్యతను తెలుసుకోండి :

భక్తులు టిటిడి వెబ్‌సైట్, ఎస్వీబీసీ ఇతర మాధ్యమాల ద్వారా టికెట్ల లభ్యతను ముందే తెలుసుకుని తమ తిరుమల ప్రయాణాన్ని ఖరారు చేసుకోవాల్సిందిగా మనవి.

ఏపీ మంత్రి విడదల రజినికి హైకోర్టు నోటీసులు

అమరావతి : గ్రానైట్ తవ్వకాలకు ఎన్‌వోసీ జారీ అంశంలో మంత్రి విడదల రజినికి ఏపీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇదే వ్యవహారంలో కడప ఎంపీ అవినాశ్‌రెడ్డి మామ ప్రతాప్‌రెడ్డికి కూడా ఉన్నత న్యాయస్థానం నోటీసులు ఇచ్చింది. పల్నాడు జిల్లా మొరకపూడిలో 91 ఎకరాల అసైన్డ్ భూమిలో

తవ్వకాలకు అనుమతించడంలో మంత్రి రజిని హస్తం ఉందంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. వివరణ ఇవ్వాలంటూ విడదల రజినితో పాటు స్థానిక తహసీల్దార్‌కు నోటీసులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను 3 వారాల పాటు వాయిదా వేసింది.

నాసికా టీకా ధర డోసుకు రూ.800..

వెల్లడించిన భారత్ బయోటెక్

దిల్లీ : దేశీయ దిగ్గజ ఔషధ తయారీ సంస్థ భారత్ బయోటెక్ అభివృద్ధి చేసిన నాసికా టీకాను 18 ఏళ్లు పైబడినవారికి బూస్టర్ డోసుగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవలే అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. త్వరలోనే ప్రైవేటులో అందుబాటులోకి రానున్న ఈ టీకా ధరను భారత్ బయోటెక్ వెల్లడించింది. సింగిల్ డోసు టీకా రూ.800 (పన్నులు అదనం)గా నిర్ణయించినట్లు తెలిపింది. భారీ స్థాయిలో సేకరించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మాత్రం రూ.320కే ఇవ్వనున్నట్లు పేర్కొంది. 'ఇంకొవాక్' పేరుతో లభ్యమయ్యే ఈ టీకా కొవిన్ యాప్ ద్వారా అందుబాటులో ఉంటుందని తెలిపింది. ముక్కు ద్వారా తీసుకునే ఈ టీకా జనవరి నాలుగో వారంలో మార్కెట్లోకి రానుంది.

ఇప్పటికే కొవాగ్జిన్ లేదా కొవిషీల్డ్ వ్యాక్సిన్ రెండు డోసులు తీసుకున్నవారు 'ఇంకొవాక్' నాసికా టీకాను బూస్టర్‌గా పొందొచ్చు. ప్రస్తుతానికి ప్రైవేటు ఆసుపత్రుల్లో మాత్రమే ముక్కు ద్వారా తీసుకునే ఈ టీకా అందుబాటులో ఉంటుంది. జాతీయ కొవిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో దీన్ని ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. 'బీబీవీ154'గా పిలిచే ఈ నాసికా టీకా 'ఇంకొవాక్' బ్రాండ్ పేరుతో మార్కెట్లో లభ్యమవుతుంది. కరోనాపై పోరులో ఇది చాలా సమర్థంగా పనిచేస్తున్నట్లు ప్రయోగ పరీక్షలో తేలింది. ప్రపంచంలో రెండు డోసుల్లో ముక్కు ద్వారా తీసుకునే మొట్టమొదటి ప్రాథమిక టీకా కూడా ఇదేనని భారత్ బయోటెక్ వెల్లడించింది.

V న్యూస్

తీరం దాటని తుపాను బాంబు

చలి... నీళ్ళు కాదు మనుషులే నిలువునా గడ్డకట్టే చలి. మైనస్ 8 నుంచి మైనస్ 48 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతతో ఇళ్ళను కప్పేసిన హిమపాతం. గింయుమనే ఈదురుగాలులు. ఇంట్లో నుంచి కాలు బయటపెట్టలేరు... వెచ్చగా ఇంట్లో ఉందామంటే కనీసం కరెంట్ లేదు. క్రిస్మస్, కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా విహార యాత్రలకు వెళదామంటే, మంచుతో హైవేలు మూత బడ్డాయి. వేల కొద్దీ సర్వీసులు రద్దయి, విమానాలు నడవడం లేదు.

తీవ్ర మంచు తుపాను రకమైన 'బాంబు సైక్లోన్' దెబ్బతో అమెరికాలోని అనేక రాష్ట్రాలు, కెనడాల్లో పరిస్థితి ఘోరంగా ఉంది. సర్వసాధారణంగా సమశీతోష్ణంగా ఉండే అమెరికాలోని దక్షిణాది రాష్ట్రాల్లోనూ కనివిని ఎరుగని స్థితి. ఇప్పటికి మరణాల సంఖ్య యాభై లోపే అంటున్నా, మోకాలి లోతు మంచులో కూరుకుపోయిన ఇళ్ళూ వాకిళ్ళనూ శుభ్రం చేసి, విద్యుత్ సరఫరాను సక్రమంగా, అందరికీ అందుబాటులోకి తెచ్చేలోగా ఇంటాబయటా ఇరుక్కుపోయిన మరెందరికి ప్రాణం మీదకు వస్తుందో చెప్పలేం.

అత్యవసర వాహనాలు సైతం కదలడానికి కష్టమవుతున్న ప్రాణాంతక రోడ్లతో మరో వారం పరిస్థితులు ఇలానే ఉంటాయన్న వార్తలు భీతి గొల్పుతున్నాయి. కెనడా సరిహద్దు నుంచి మెక్సికో సరిహద్దు వరకు 3 వేల కిలోమీటర్ల పైగా ఇదే దుర్భర వాతావరణం. అమెరికా జనాభాలో 60 శాతం మందికి ఏదో రకమైన ఇబ్బందులు. న్యూయార్క్ రాష్ట్రం బఫలో నగరం మంచు తుపాను గాలులు, హిమపాతంతో స్తంభించిపోయింది. నయాగరా అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద 43 అంగుళాల ఎత్తున మంచు పేరుకుంది. మరిగే నీటిని గాలిలోకి విసిరితే, తక్షణమే మంచుగడ్డగా మారుతున్న పరిస్థితి చూశాక, ఇది 'తరానికి ఒకసారి వచ్చే' మంచు తుపానని ఎందుకన్నదీ అర్థమవుతుంది.

అట్లాంటిక్ మహాసముద్ర తుపానులు, చక్రవాతాల సీజన్ అమెరికాకు కొత్త కాదు.

ఉష్ణమండల ప్రాంతాల్లో వేడెక్కిన సముద్ర జలాల వల్ల వేసవిలో చక్రవాతాలు ఏర్పడతాయి. ఆ తుపానులు తెచ్చే వరదల జలవిలయం ఒక ఎత్తైతే, తాజాగా విరుచుకుపడ్డ శీతకాలపు మంచు తుపాను మరో ఎత్తు. 24 గంటల్లో 24 మిల్లీ బార్స్, అంతకన్నా ఎక్కువగా వాతావరణ పీడనం ఒక్కసారిగా చకచకా పడిపోయి, బలమైన తుపానుగా మారితే 'బాంబు సైక్లోన్' అంటారు.

బాంబు పేలినట్టు పీడనం హఠాత్తుగా పడిపోవడాన్ని దృష్టిలో పెట్టుకొని అలా పిలుస్తారు. ఈదురుగాలులు, కన్ను పొడుచుకున్నా కనిపించని తీవ్ర హిమపాతం ఈ తుపానుతో అనూహ్య పరిణామాలు. ఒంటిపై ఏమీ లేకుండా 5 నిమిషాలుంటే, మనిషి మొద్దుబారి పోతాడు. ఇవెంత ప్రమాదకరమో చెప్పేందుకు 1980లో శాస్త్రవేత్తలు బాంబు సైక్లోన్ అనే మాట సృష్టించారు.

ఇలియట్ అని పేరుపెట్టిన తాజా మంచు తుపాను దెబ్బకు ఒక దశలో 17 లక్షల మందికి పైగా విద్యుత్ సరఫరా లేక ఇక్కట్ల పాలయ్యారు. సోమవారానికి ఆ సంఖ్య 2 లక్షల లోపునకు రావడం ఒకింత సాంత్వన. 2021లో టెక్సాస్‌లో భీకర హిమపాతంతో పవర్‌గ్రిడ్ విఫలమై, 200 మందికి పైగా ప్రాణాలు పోగొట్టుకున్న విషాదం లాంటివి పునరావృతం కాకపోవడం ఊరట. అమెరికాలో 13.5 కోట్ల మందిని కడగండ్ల పాల్జేసిన మంచు తుపానుతో పంటలు, పశువులు, చివరకు రైల్వేలైన్లు దెబ్బ తినిపోతున్నాయి. నిరుడు ఇలాగే శీతకాలపు మంచులో రైతులు తమ పశువులకు దాణా, నీళ్ళు అందించలేక తిప్పలు పడ్డారు. ఈసారి నిన్నటి దాకా దుర్భిక్షంతో అల్లాడిన పంటలకు ఇది కొత్త దెబ్బ. ఈ తుపానుండేది కొద్ది రోజులైనా, ఆహారధరలు పెరగడం సహా ప్రభావం దీర్ఘకాలికమే.

మరోపక్క వారం రోజులుగా ఉత్తర జపాన్‌లో శీతకాలపు సగటుకు దాదాపు మూడు రెట్లు ఎక్కువ మంచు కురిసి, ప్రాణహాని జరిగింది. అమెరికా లానే జపాన్‌లోనూ రైళ్ళు, విమాన సేవల రద్దు, కరెంట్ కష్టాలు. ఇవన్నీ ఇప్పుడు మేలుకొలుపులు. ప్రకృతిపై మనం సాగించిన తీవ్ర విధ్వంసానికి అనుభవిస్తున్న ఫలితాలు. పర్యావరణ మార్పులు మనపై చూపుతున్న ఆగ్రహానికి ప్రతీకలు.

అరుదుగా వస్తాయనే బాంబు సైక్లోన్లు ఆ మధ్య 2019లో, మూడేళ్ళకే మరోసారి ఇప్పుడూ రావడం గమనార్హం. ఆందోళనకరం ఏమిటంటే, పర్యావరణ మార్పుల పుణ్యమా అని భవిష్యత్తులో మరిన్ని బాంబు సైక్లోన్లు వస్తాయట. ఒక్క బఫలో నగరంలోనే1976 నాటి రికార్డ్‌కు రెట్టింపు హిమపాతం గత శుక్రవారం జరిగింది. 1878 తర్వాత గత 144 ఏళ్ళలో ఎన్నడూ లేనంత వర్షం కురిసింది. ఇవన్నీ పదే పదే మనకు చెబుతున్నది ఒక్కటే... ఇక ఆలస్యం చేస్తే ప్రపంచానికి ముప్పు.

ఇప్పటికే ఋతువులు గతులు తప్పాయి. ఈ ఏడాది బ్రిటన్, యూరప్‌లలో కనివిని ఎరుగని వడగాడ్పులు, సతతం పారే నదులు ఎండిపోవడం చూశాం. ఎండ, వాన, చలి %--% ప్రతిదీ గరిష్ఠానికి చేరుతున్న కాలంలోకి వచ్చేశాం. మనం చేస్తున్న ప్రకృతి విధ్వంసం, విడుదల చేస్తున్న గ్రీన్‌హౌస్ వాయువులే ఇప్పుడు శాపాలయ్యాయి. నామమాత్ర 'కాప్' సదస్సుల లాంటివి పెట్టి, ఊకదంపుడు ఉపన్యాసాలిస్తే ఉపయోగం లేదు. అగ్రరాజ్యాల అలక్ష్యం సహా అనేక కారణాలతో పర్యావరణ పరిరక్షణకు పెట్టుకున్న లక్ష్యాలను ప్రపంచం చేరుకున్న దాఖలాలూ లేవు.

పర్యావరణ పరిరక్షణ బాధ్యత వర్ధమాన దేశాలదేనని తప్పించుకోజూస్తే కష్టమే. ప్రకృతి హెచ్చరికల్ని విస్మరిస్తే, మూల్యం చెల్లించుకోక తప్పదు. అగ్రరాజ్యంలో తాజా మంచు తుపాను బీభత్సం అచ్చంగా జగత్ప్రళయ సినిమాల్లోని దృశ్యాల్లా ఉన్నాయని పలువురి వ్యాఖ్య. ఇకనైనా కళ్ళు తెరవకుంటే భూతాపోన్నతితో వచ్చేది అచ్చంగా ప్రళయమేనని గుర్తించాలి. ప్రపంచ దేశాలన్నీ తగు చర్యలకు నడుం బిగించాలి.

స్థానిక సమస్యలకు తక్షణమే పరిష్కరిస్తాం కార్పొరేటర్ రాగం నాగేందర్

(వి న్యూస్, శేరిలింగంపల్లి): శేరిలింగంపల్లి డివిజన్ లోగల రైల్ విహార్ కాలనీ, హుడాట్రేడ్ సెంటర్ లోని రంగప్రసాద్ రెసిడెన్సీలో స్థానిక వాసుల సమస్యలను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యటించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ కాలనీ వాసులు తమ దృష్టికి తీసుకువచ్చిన యుజిడి సమస్యను, మంజీరా వాటర్ సమస్యను, మరియు పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని ప్రజల సౌలభ్యం కొరకు రోడ్ వైడింగ్ ను చేపట్టాలని అలాగే పై సమస్యలను త్వరగా పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశించారు. కాలనీలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ప్రతి సమస్య పరిష్కారం కొరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ ఏరియా మేనేజర్ సుబ్రహ్మణ్యం రాజు, రైల్ విహార్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, రంగప్రసాద్ రెసిడెన్సీ అసోసియేషన్ సభ్యులు మరియు కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, స్థానిక కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

దేశంలో ఎక్కడా లేనివిధంగా స్మార్ట్ మీటర్ తో పాటు సంబంధిత పరికరాలు, సామాగ్రి ప్రభుత్వమే అందిస్తుంది

- శ్రీకాకుళం జిల్లాలో పైలట్ ప్రాజెక్టుతో సత్ఫలితాలు..

- వివరాలను వెల్లడించిన ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్

(వి న్యూస్, విజయవాడ): దేశంలోనే మొట్ట మొదటిసారిగా స్మార్ట్ మీటర్ తో పాటు సంబంధిత పరికరాలు, సామాగ్రి కూడా రాష్ట్రప్రభుత్వమే అందిస్తున్నదని ఆంధ్రప్రదేశ్ ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ తెలిపారు. రైతులకు సాధికారిత కల్పిస్తూ.. ఏ రాష్ట్రంలో లేని విధంగా మీటర్ ఒక్కటే పెట్టడం కాకుండా రైతుల సంరక్షణ కూడా ప్రభుత్వమే తీసుకుందన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల రైతులు ఎవరు ఎంత సమయం వినియోగించారో తెలుసుకోవచ్చని, తద్వారా 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ కోసం అధికారులను కూడా ప్రశ్నించే హక్కు ఉంటుందన్నారు. విజయవాడలో గుణదలలోని విద్యుత్ సౌధలో మంగళవారం మీడియా ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో స్మార్ట్ మీటర్లు అంటే ఏమిటి, స్మార్ట్ మీటర్లలో ఉపయోగించే టెక్నాలజీలు, స్మార్ట్ మీటర్ల వల్ల ప్రయోజనాలు, వేరే ఇతర మీటర్లు ఎందుకు వినియోగించడం లేదు తదితర అంశాలపై సమగ్రంగా వివరించారు.

ఈ సందర్భంగా ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా స్మార్ట్ మీటర్ల వల్ల రైతులు తాము వాడిన విద్యుత్తుకు ప్రభుత్వం నుంచి సబ్సిడీ రూపంలో అందుకున్న సొమ్మును తామే నేరుగా డిస్కమ్‌లకు చెల్లిస్తారన్నారు. రాష్ట్రంలో 99 శాతం మంది రైతులకు సంబంధించి మొబైల్ నెంబర్, ఆధార్, బ్యాంక్ అకౌంట్స్ అనుసంధానం పూర్తి అయ్యిందన్నారు. బ్యాంక్ అకౌంట్స్ లేని వారికోసం స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్ఎల్‌బీసీ)తో చర్చించి డిసెంబర్ 31వ తేదీలోపు వారికీ అకౌంట్స్ ఓపెన్ చేయిస్తామన్నారు. ఆర్డీఎస్ఎస్ స్కీమ్ లో భాగంగా మార్చి 2025 నాటికి అన్ని చోట్లా స్మార్ట్ మీటర్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలిచ్చిందని తెలిపారు. వినియోగదారుల మీటర్లను స్మార్ట్ మీటర్లుగా మార్చాలని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ 2019లోనే రెగ్యులేషన్ ఇచ్చిందని తెలిపారు. అందుకే 2019 లోనే అన్ని మీటర్లను స్మార్ట్ మీటర్లుగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. వ్యవసాయ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు పెట్టాలని 2020లో రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని తెలిపారు. రాష్ట్రంలో 18 లక్షల 56 వేల వ్యవసాయ కనెక్షన్లను స్మార్ట్ మీటర్లుగా పెట్టాలని నిర్ణయం తీసుకుందన్నారు. ఈ మీటర్లకు కేంద్రం నుంచి ఒక్కో మీటర్ కు 900 రూపాయల గ్రాంట్ ఇస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ చొరవతో త్వరితగతిన చేయడం ద్వారా మరో 450 రూపాయలు అదనపు గ్రాంట్ కలిపి మొత్తం 1350 రూపాయలు గ్రాంట్ గా లభిస్తుందన్నారు. మీటర్లతో పాటు అలైడ్ మెటీరియల్ ను కూడా రాష్ట్ర ప్రభుత్వమే అందించడం వల్ల ప్రభుత్వం పై అదనపు భారం పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తితో అలైడ్ మెటీరియల్ అందిస్తున్నందుకు ఆర్.డీఎస్ఎస్ ద్వారా 60% గ్రాంట్ ఇచ్చేందుకు కేంద్రం అంగీకరించిందని ఆయన తెలిపారు. మెకానికల్ మీటర్లు, తర్వాత ఎలక్ట్రో మెకానికల్ మీటర్లు, ఇన్‌ఫ్రా రెడ్ డేటా అసోషియేషన్ (ఐఆర్‌డీఏ) మీటర్లు కాలానుగుణంగా మార్పుచెందుతూ తర్వాత స్మార్ట్ మీటర్ల టెక్నాలజీ వచ్చిందన్నారు. స్మార్ట్ మీటర్ల వినియోగంతో ప్రయోజనాలను వివరిస్తూ.. రియల్ టైం లో డేటా అందుతుందని, గ్రిడ్ మేనేజ్ మెంట్ సులభతరం అవుతుందన్నారు. సోలార్, గ్రిడ్ నుంచి వస్తున్న రియల్ టైం లోడ్ ను మ్యానేజ్ చేయాలంటే స్మార్ట్ మీటర్ల ద్వారా వీలవుతుందన్నారు. గ్రిడ్ మ్యానేజ్ మెంట్ చేసుకోవడానికి స్మార్ట్ మీటర్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. రైతులు ప్రమాదాలకు గురికాకుండా అరికట్టవచ్చునని ఆయన వివరించారు. కోవిడ్ సమయంలో సరఫరా వ్యవస్థలు దెబ్బతిని ప్రతి వస్తువు ధర విపరీతంగా పెరిగాయని, అప్పటి పరిస్థితులకు తగ్గట్టు కంపెనీలు రేట్లు కోట్ చేశాయని విజయానంద్ తెలిపారు. కోవిడ్ తగ్గి పరిస్థితులు మామూలు స్థాయికి రావటంతో పరికరాల ధరలూ తగ్గడంతో ప్రస్తుత ధరలతో రివైజ్డ్ ఎస్టిమేట్స్ ఇవ్వాలని డిస్కంలను కోరారని, వాటికి అనుగుణంగానే టెండర్లను నిర్వహిస్తామని తెలిపారు. టెండర్లు అన్నీ అత్యంత పారదర్శకంగా ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పారదర్శకత నిర్ణయాల్లో భాగంగా 'జ్యూడిషియల్ ప్రివ్యూ' తీసుకొచ్చిందని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ మీటర్లకు గ్రాంటు ఇస్తూ... వీటి ఏర్పాటుకు నిబంధనలు పెట్టిందని, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా టెండర్లు నిర్వహిస్తున్నామన్నారు. టెండర్లు ఇప్పటికీ ఓపెన్ గా ఉన్నాయి.. నిబంధనలకు అనుగుణంగా ఎవరైనా పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని శ్రీకాకుళం జిల్లాలో స్మార్ట్ మీటర్ల పైలట్ ప్రాజెక్ట్ సత్ఫలితాలు ఇచ్చిందన్నారు. ఈ పైలట్ ప్రాజెక్టు కింద వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టడం వల్ల 30 శాతం విద్యుత్తు ఆదా అవుతుందన్నారు. అలాగే ఒక స్వచ్ఛంద సంస్థ చేసిన సర్వేలో 20 శాతం విద్యుత్ ఆదా అవుతుందని తేలిందన్నారు. రాష్ట్రంలో సంవత్సరానికి 12 వేల మిలియన్ యూనిట్లు వ్యవసాయ విద్యుత్ వినియోగం జరుగుతుందన్నారు. దీని ప్రకారం 20 శాతం విద్యుత్ ఆదా అయితే దాదాపు 1900 కోట్ల రూపాయలు, 30 శాతం విద్యుత్ ఆదా అయితే దాదాపు 3,000 కోట్ల రూపాయలు ఆదా అవుతాయని విజయానంద్ వివరించారు.

ఈ కార్యక్రమంలో ఏపీసీపీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జె. పద్మజనార్ధన రెడ్డి మాట్లాడుతూ.. స్మార్ట్ మీటర్ల పనితీరును ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్ కో సీఎండీ %ఉ% ఏపీ జెన్ కో ఎండీ బి. శ్రీధర్, ఇంధన శాఖ డిప్యూటీ కార్యదర్శి బి.ఏ.వి.పి. కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను అభినందించిన కలెక్టర్

(వి న్యూస్ మచిలీపట్నం): జిల్లా నుంచి వివిధ క్రీడల్లో ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అభినందించారు. మంగళవారం స్పందన సమావేశపు మందిరంలో ఆయన క్రికెట్, చెస్, సాఫ్ట్ బాల్ క్రీడల్లో రాణించి జిల్లా నుంచి జాతీయ స్థాయికి ఎంపికైన అండర్-17 కేటగిరీ విద్యార్థులను అభినందించారు. క్రికెట్ విభాగంలో గిలకలదిండి మున్సిపల్ ఉన్నత పాఠశాల నుంచి నలుగురు బాలికలు, చెస్ విభాగంలో స్థానిక నిర్మలా హైస్కూల్ నుంచి ఒక బాలిక, సాఫ్బల్ విభాగంలో ఘంటసాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఒక బాలుడు జాతీయ స్థాయికి ఎంపికైనట్లు కలెక్టర్కు కోచ్లు తెలిపారు. జాతీయ స్థాయిలో సైతం గొప్పగా రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ కలెక్టర్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా విద్యాశాఖాధికారిణి తహెరా సుల్తానా, ఉమ్మడి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అజయ్ కుమార్, కోచ్లు లేళ్ల అశోక్, లక్ష్మీనారాయణ తదితరులు కలెక్టర్ తో పాటు ఉన్నారు.

ఆత్కూరు సహకార సంఘంలో డిపాజిట్ గోల్ మాల్ బాధితులకు న్యాయం చేస్తాం : జిల్లా ఆప్కాబ్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు



(వి న్యూస్ గన్నవరం): ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్న ఎస్.శంకరరావు మరియు క్యాషియర్ గా పనిచేస్తున్న కే . శివకుమారి రూ .2.65 కోట్లు మేరకు ఖాతాదారుల డిపాజిట్ నగదును గోల్ మాల్ చేసియున్నారని, బాధితులకు న్యాయం చేసేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఆప్కాబ్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. ఆత్కూర్ సహకార సంఘంలో డిపాజిట్లు సొమ్ము పోగొట్టుకున్న బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి గన్నవరం ఎమ్మెల్యే వంశీ వినతి పత్రం ఇవ్వడంతో, సీఎం పేషీ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు తన్నీరు నాగేశ్వరరావు జిల్లా అధికారులతో కలిసి మంగళవారం గన్నవరం ఎమ్మెల్యే వంశీతో సమావేశం జరిపారు. తన్నీరు మాట్లాడుతూ సహకార సంఘం నందు ఫిక్స్డ్ డిపాజిట్ చేయుటకు వచ్చిన ఖాతాదారులకు నకిలీ సర్టిఫికెట్లు , నకిలీ రసీదులు ఇచ్చి సుమారు రూ.1.36 కోట్లు నగదును సంఘ ఖాతాకు జమ చేయకుండా సొంతానికి వినియోగించుకున్నారని అధికారుల విచారణలో తేలినట్లు చెప్పారు. సంఘ పొదుపు ఖాతాలలో నగదు జమ చేసుకొనుటకు వచ్చిన ఖాతాదారుల వద్ద నగదు తీసుకుని వాటిని సంఘ ఖాతాలో జమచేయక రూ.69.00 లక్షలు మేరకు సొంతానికి వినియోగించుకున్నారని గుర్తించినట్లు తెలిపారు. అదేవిధంగా సంఘంలో ఉన్న వివిధ ఖాతాదారుల ఫిక్స్డ్ డిపోసిట్స్ పై రుణాలను వారు ఇరువురు దరఖాస్తులు నింపుకొనుట ద్వారా మంజూరు చేసి ఖాతాదారులకు తెలియకుండానే రూ.48.00 లక్షలు మేరకు విత్ డ్రా చేసుకునియున్నారని తెలిపారు. అదేవిధంగా క్రాప్ లోన్ల కొరకు వచ్చిన రైతులకు ఋణాలు మంజూరు కాబడినప్పటికీ వారికి తెలియపరచక ఆయా రుణ మొత్తాలను రూ.11.00 లక్షలు మేరకు విత్ డ్రా చేసుకుని వినియోగించుకునియున్నారని వివరించారు. ఆ ఇరువురు ఉద్యోగులు చేసిన మోసం తెలిసిన అనంతరం బ్యాంక్ ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించగా అసిస్టెంట్ రిజిస్ట్రార్ , గుడివాడ సబ్ డివిజన్ వారు జరిపిన విచారణలో పైన పేర్కొన్న ప్రకారం రూ.2.65 కోట్లు మేరకు మోసం జరిగినదని తేల్చినట్టుగా తెలిపారు. ఎమ్మెల్యే వంశీ మాట్లాడుతూ సంఘ సెక్రటరీ, క్యాషియర్ చేసిన మోసపూరిత చర్యల వలన సుమారు 100 మంది బాధితులు అనేక ఇబ్బందులకు గురగుచున్నారని, వారంతా చిన్నకారు రైతులు . కేవలం వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగించుచున్నారని చెప్పారు. ఆయా కుటుంబాలలో విద్య , వైద్య , వ్యవసాయ అవసరాల కొరకు నగదును సంఘ ఖాతాలలో దాచుకోగా ఆ నగదును మోసగించి సంఘ ఉద్యోగులు దోచుకోవడంతో వారంతా లబోదిబోమని విలపించుచున్నారని తన్నీరు, జిల్లా అధికారుల దృష్టికి తెచ్చారు. రిజర్వ్ ఫండ్ , సి.జి.ఎఫ్ , బిల్డింగ్ ఫండ్ , బి.డి.ఆర్ మరియు ధాన్యం కొనుగోలు కేంద్రం కమీషన్ ల రూపంలో ఆత్కూరు గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం యొక్క నిధులు కేడీసీసీ బ్యాంక్ వద్ద నిల్వ ఉన్నవనీ సదరు నిల్వ నగదు నుండి తక్షణమే బాధితులను ఆదుకోవలసియున్నదనీ విన్నరించారు. దరిమిలా తన్నీరు మాట్లాడుతూ.. సొమ్ము గోల్ మాల్ వ్యవహారంలో జిల్లాస్థాయి అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలన చేసి బాధితులను ఆదుకోవడానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా బాధితులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కోపరేటివ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. బాధితులకు కచ్చితంగా న్యాయం జరిగి తీరుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కో-ఆపరేటివ్ డిఆర్ విజయలక్ష్మి, జిల్లా బ్యాంక్ జిఎం రంగబాబు, ఏజీఎం ఎం. శ్రీనివాసరావు, డిపిఓ ఫణి కుమార్, ఆత్కూరు గ్రామ మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు చిట్టిబాబు పాల్గొన్నారు.

2023 ఆలయ క్యాలండర్ ఆవిష్కరించిన మంత్రి కొట్టు సత్యనారాయణ

(వి న్యూస్, విజయవాడ): ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము 2023 సంవత్సరపు ఆలయ క్యాలండర్ ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణా ధికారి దర్భముళ్ల భ్రమరాంబ , దేవాదాయశాఖ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాస్, ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్లు కె. వి. ఎస్ కోటేశ్వరా రావు, ఎల్. రమాదేవి, సహాయ కార్యనిర్వాహణాధికారి బి. వెంకటరెడ్డి ఇతరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి ఆలయ మాస్టర్ ప్లాన్ పనుల గురించి మీడియా నుద్దేశించి మాట్లాడారు.

కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ కి జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు

(వి న్యూస్ విజయవాడ): విద్యార్థులకు నైపుణ్య అభివృద్ధిని అందించడంలో కెఎల్ విశ్వవిద్యాలయం అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి – ఏఐసిటిఈ నుండి జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు లభించిందని విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథివర్మ తెలిపారు. విజయవాడ లోని యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అంతర్జాతీయ, జాతీయ కంపెనీలలో ప్లేసెమెంట్స్ వచ్చేలా, అలాగే ఔత్సాహిక వ్యాపారవేత్తలను ప్రోత్సహించేలా ప్రత్యేక నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని వీటి ఫలితంగానే గత విద్యా సంవత్సరంలో ప్లేసెమెంట్స్ కోసం శిక్షణ పొందిన విద్యార్థులు వంద శాతం ఉద్యోగాలను పొందారని, అలాగే తమ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న అనేకమంది అధ్యాపకులకు , మెంటార్లకు కూడా ఆయా రంగాలలో ఎక్స్ లెన్స్ అవార్డులు కూడా రావడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ నెల 23న న్యూఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో భారత ప్రభుత్వ విద్య మరియు నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఛైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై కెఎల్ విశ్వవిద్యాలయానికి ఆలిండియా మొదటి ర్యాంకును ప్రదానం చేసినట్లు తెలిపారు. నైపుణ్యాభివృద్ధి విభాగం డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్ మాట్లాడుతూ ఇంటర్న్ షిప్ లు, ఉద్యోగాల కల్పనల ఫలితాలలో ఉత్తమ పనితీరు కనబరుస్తున్న సంస్థగా 2022 కు కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో కెఎల్ విశ్వవిద్యాలయం లో పనిచేస్తున్న అధ్యాపకులు ఉత్తమ అవార్డులను పొందినట్లు ఆయన ప్రకటించారు. విశ్వవిద్యాలయంలో జరుగుతున్న నైపుణ్య అభివృద్ధి, ఇంటర్న షిప్ లకు, ఉద్యోగాల కల్పనల ప్రక్రియకు మార్గదర్శకత్వం వహించి, ప్రతి విద్యార్థిని ప్రోత్సహించి , ప్రతి విద్యార్థికి అవసరమైన శిక్షణను సకాలంలో పూర్తి చేయడం కోసం ప్రత్యేక శ్రద్ధ వహించి, ఉత్తమ ఫలితాలను సాధించినందుకు గాను విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథివర్మ ఎక్సలెన్స్ అవార్డును అందుకోగా, నైపుణ్య అభివృద్ధి మరియు విద్యార్థుల పురోగతి డీన్ డాక్టర్ ఎ శ్రీనాథ్ కి డీన్ ఎక్సలెన్స్ అవార్డు లబించింది. విశ్వవిద్యాలయ మెంటార్లు డా. చందన్, డాక్టర్ నిలు సింగ్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చందన్, పాలో ఆల్టోకు 2022వ సంవత్సరాని ఉత్తమ భోదనా మరియు మెంటర్లుగా అవార్డు పొందారని తెలిపారు.అదేవిధంగా కెఎల్ హైదరాబాదు క్యాంపస్ లో మెంటార్లుగా వ్యవహరించిన అధ్యాపకులు ఎడబ్ల్యుఎస్‌కు సిఎస్ఇ ప్రొఫెసర్ డాక్టర్ కె శ్రీనివాస్, డాక్టర్ సిహెచ్ రాధికా రాణి, జూనిపర్ లకు కూడా ఉత్తమ బోధన మరియు మెంటార్లు గా అవార్డులు అందుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిషన్స్ విభాగం డైరెక్టర్, డాక్టర్ జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అరాచక శక్తులను అణిచి వేయాలి : బొల్లా వెంకన్న

(వి న్యూస్ బంటిమిల్లి): తెలుగు జాతి ఆత్మగౌవురవానికి నిలువెత్తు రూపం ఎన్టీఆర్, పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం నూజెండ్ల లోఎన్టీఆర్, విగ్రహం కూల్చివేయడం అమానుషం, తక్షణమే దుండగులను పట్టి కఠిన చెర్యలు గైకొనాలి అని అఖిల భారత ఎన్టీఆర్. అభిమానసంఘాల సమైక్య ప్రధాన కార్యదర్శి బొల్లా వెంకన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారులను కోరారు. ఈ చర్య ను తెలుగు జాతి ఖండించాలి అని కూల్చి వేసిన ఎన్టీఆర్ విగ్రహం స్థానం లో క్రొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేసి దివంగత మహానాయకుడు ఎన్టీఆర్, ఇతర నాయకుల విగ్రహాలను కూల్చి వేయడం ధ్వంసం చేయడం లాంటివి జరగకుండ చర్యలు గైకొనాలి అని బొల్లా వెంకన్న అన్నారు.

మంగళవారం ప్రత్యేకరాధనలు

(వి న్యూస్ మచిలీపట్నం): పరాసుపేట మచిలీపట్నం ఆర్సీఎం చర్చి నందు ప్రతి మంగళవారం సాయంత్రం పునీత పాదువాపురి అంతోని వారి గౌరవార్థం జరుగు ప్రార్థనలో మచిలీపట్నం, ఇతర గ్రామాల నుండి క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు. రెవ ఫాదర్ లాము జయరాజు ఆధ్వర్యములో జరుగుతున్న ఈ దివ్య బలి పూజలని ఈ మంగళవారం ఫాదర్ రవి నిర్వహించారు. 9 మంగళవార నవీన ప్రార్థనలు, 13 ప్రత్యేక మంగళవారాలు ప్రార్థనలో పాల్గొన్న వారికి ఎన్నో అద్భుత కార్యములు జరుగుచున్నవి. . మేలులు జరిగిన వారు సాక్ష్యములుహొఇస్తున్నారు. సిస్టర్స్ ,విన్సెంట్ పాల్ ,సొసైటీ సభ్యులు , సలహా మండలి సభ్యులు , క్రైస్తవ భక్తులు, ఉపదేశి , ఏ ఐ సి సి సభ్యులు మువ్వల యోహాను,కారే ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 11 పథకాల క్రింద 8,500 మంది లబ్దిదారులకు 18.29 కోట్ల రూ.లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

(వి న్యూస్ మచిలీపట్నం): అర్హులైన ప్రతి ఒక్కరికి వివిధ ప్రభుత్వ పథకాల క్రింద లబ్ది చేకూర్చడమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అన్నారు. నవరత్నాలు– ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమం మంగళవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్సు ద్వారా నిర్వహించగా, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పాల్గొని బటన్ నొక్కి రాష్ట్ర వ్యాప్తంగా 2.79 లక్షల మంది లబ్దిదారులకు 591 కోట్ల రూ.లు లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమం విసికి హాజరైన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ వివిధశాఖల అధికారులతో కలసి కృష్ణాజిల్లాలో 11 సంక్షేమ పథకాల క్రింద అర్హత కలిగి వివిధ కారణాలతో లబ్ది అందని వారికి ఈ రోజు జిల్లాలో 8,500 మంది లబ్దిదారులకు 18.29 కోట్ల రూ.లు (నమూనా చెక్కులు) జిల్లా కలెక్టర్ పంపిణీ గావించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ఏఒక్కరికి సంక్షేమ పథకాలు అంద కుండా ఉండకూడదనే లక్ష్యంతో గత జూన్ నుండి డిశంబర్ దాకా వివిధ పథకాలు అందని వారు చేసుకున్న ధరఖాస్తులు రీ వెరిపై చేసి ఈ రోజు ఆయా పథకాల లబ్ది అందించడం జరిగిందన్నారు. జిల్లాలో జగనన్న విద్యా దీవెన పథకం క్రింద 3,709 మంది లబ్దిదారులకు 10.91 కోట్లు, వైయస్ఆర్ కాపునేస్తం పథకం క్రింద 1209 మంది లబ్దిదారులకు 1.81 కోట్లు, వైయస్ఆర్ చేయూత క్రింద 1190 మంది లబ్దిదారులకు 2.23 కోట్లు, జగనన్న అమ్మఒడి క్రింద 1051 మంది విద్యార్థుల తల్లులకు 1.36 కోట్లు, జగనన్న వసతి దీవెన క్రింద 475 మంది విద్యార్థులకు 39.87 లక్షలు, వైయస్ఆర్ వాహన మిత్ర పథకం క్రింద 305 మంది లబ్దిదారులకు 30.50 లక్షలు, వైయస్ఆర్ మత్స్యకార భరోసా పథకం క్రింద 266 మంది లబ్దిదారులకు 26.60 లక్షలు, వైయస్ఆరేనేతన్న నేస్తం పథకం క్రింద 141 మంది లబ్దిదారులకు 33.84 లక్షలు, వైయస్ఆర్ ఉచిత పంటల భీమా పథకం క్రింద 118 మంది రైతులకు 61.23 లక్షలు, ఈబిసి నేస్తం పథకం క్రింద 23 మంది లబ్దిదారులకు 3.45 లక్షలు, జగనన్న చేదోడు పథకం క్రింద 13 మంది లబ్దిదారులకు 1.30 లక్షలు మొత్తం 11 పథకాల క్రింద 8,500 మంది లబ్దిదారులకు 18 కోట్ల 28 లక్షల 89,500 రూ.లు అందించినట్లు తెలిపారు. అంతేకాకుండా వైయస్ ఫించన్ కానుక పథకం క్రింద 2500 రూ.ల నుండి 2750 రూ.లకు పెంపు చేసి జనవరి 1 నుండి లబ్దిదారులకు అందంచడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, ఎఎస్పి ఎన్.వి. రామాంజనేయులు, డిఎల్ డివో సుబ్బారావు, జిల్లా వ్యవసాయాధికారి మనోహరరావు, జిల్లా రవాణాశాఖాధి కారి సీతపతిరావు, సాంఘిక సంక్షేమశాఖ డిడి సరస్వతి, చేనేత జౌళిశాఖ అధికారి ఎస్. రఘునంద, తదితరులు పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న ముఖ్యమంత్రి జగన్

(వి న్యూస్ మార్కాపురం): యర్రగొండపాలెం లో మంత్రి సురేష్ అతిథిగృహంలో సురేష్ కి చేరుకొని సురేష్ మాతృమూర్తికి నివాళులు అర్పిస్తున్నా ముఖ్యమంత్రి జగన్

పార్టీలు వేరైనప్పటికీ మంచి కార్యక్రమం తలపెట్టిన వారికి ఎప్పుడూ నా ప్రోత్సాహం ఉంటుంది - ఎమ్మెల్యే వంశీ

కన్నతల్లిని, జన్మభూమిని మరిచిపోకూడదు - తానా కమ్యూనిటీ కో ఆర్డినేటర్ కసుకుర్తి రాజా

(వి న్యూస్ హనుమాన్ జంక్షన్): పార్టీలు వేరైనప్పటికీ ఒక మంచి కార్యక్రమం తలపెట్టిన వారికి ఎప్పుడూ తన ప్రోత్సాహం ఉంటుందని అవసరమైతే ఒక అడుగు తగ్గి వారిని ప్రోత్సహిస్తానని గన్నవరం శాసన సభ్యులు వల్లభనేని వంశీ అన్నారు. మంగళవారం బావులపాడు మండలం వీరవల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తానా కమ్యూనిటీ కో ఆర్డినేటర్ కసుకుర్తి రాజా విద్యార్థులకు ఉపయోగపడే లక్షలాది రూపాయలు విలువచేసే సైకిల్ షెడ్డును నిర్మించడమే కాక చుట్టుపక్కల గ్రామాల్లోని రైతులకు ఉపకరణాలను అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వంశీ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో అనేక మార్పులు జరుగుతున్నాయని అన్నారు. ఒక మంచి కార్యక్రమం చేసిన కసుకుర్తి రాజాను అభినందించారు. దాత తానా కమ్యూనిటీ కో ఆర్డినేటర్, వీరవల్లి వాసి కసుకుర్తి రాజా మాట్లాడుతూ తిరిగిన భూమిని కన్న తల్లిని మర్చిపోకుండా ఉండేందుకు మనతోపాటు పెరిగిన గ్రామస్తులకు సహకారం అందించేందుకు సేవా కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రైతులక్ష్మి పేరుతో రైతులకు కావలసిన పరికరాలు, శీతాకాలంలో కప్పుకునేందుకు మంచి రగ్గులు కూడా అందించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా దాత దానశీలి కసుకుర్తి రాజాను ఎమ్మెల్యే వంశీ తో పాటు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తానా ఫౌండేషన్ అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, జడ్పిటిసి కొమరవెల్లి గంగాభవాని, ఎంపీపీ యరగొర్ల నగేష్, వైస్ ఎంపీపీ చందు రమాదేవి, సర్పంచ్ పిల్లా అనిత, గూడవల్లి సుధాకర్, కలపాల రాజబాబు, నక్కా గాంధీ, కోడేబోయిన బాబి తదితరులు పాల్గొన్నారు.

V స్మార్ట్ యాడ్స్

Insurance
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్. 9246761404 08672-221097

LOANS
HOME LOANS BUSINESS LOANS... PLEASE CONTACT: 9399936609

వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్.. సంప్రదించండి 9848667347

LOANS
పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, అగ్రికల్చర్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్ అన్ని రకాలలోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. వడ్డీ 50 పైసలు. 1 లక్ష నుంచి 50లక్షల వరకు ఇవ్వబడును. కావల్సిన వారు సంప్రదించండి: 7095129660

మస్కిటో డోర్స్&విండోస్
చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును. సంప్రదించండి: చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్ గొడుగుపేట-మచిలీపట్నం సెల్:9182197822 9121605277

తక్కువధరకే ప్రకటనలు
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

LOANS
BUSINESS LOANS MORTIGAGE LOANS CONTACT : 9491624334

అమ్మబడును
మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205 సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం

వంట మనిషి కావలెను
మచిలీపట్నం జల్లువారితోట డీమార్టు వెనుక నలుగురు గల కుటుంబంనకు వంట మనిషి కావలెను. (నాన్‌వెజ్) సంప్రదించండి: (ఉదయం10 నుంచి2గంటల) సెల్:7032931205

మోపిదేవిలో టాబ్స్, స్టడీ మెటీరియల్ పంపిణీ

(వి న్యూస్ మోపిదేవి): అవనిగడ్డ నియోజకవర్గం మోపిదేవి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 8 వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ, జిల్లా పరిషత్ నిధులతో 10 వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్, జిల్లాపరిషత్ ఛైర్పర్సన్ ఉప్పాల హారిక, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ యువ కేంద్రం సౌజన్యంతో , జన చైతన్య సమితి ఆధ్వర్యంలో నేడు రేపు ఆటలు పోటీలు

(వి న్యూస్ పెదకూరపాడు): నెహ్రూ యువ కేంద్రం (గుంటూరు) సౌజన్యంతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో పెదకూరపాడు క్లస్టర్(బ్లాక్) లెవెల్ ఆటల పోటీలు ఈనెల 28,29 తేదీలలో జరుగుతాయని జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెదకూరపాడులోని జి ఆర్ సి ఆర్ కే శ్రీ చైతన్య హై స్కూల్ గ్రౌండ్లో వాలీబాల్, కబడ్డీ, షటిల్, రన్నింగ్, లాంగ్ జంప్, షాట్ పుట్ తదితర అటల పోటీలు జరుగుతాయని వివరించారు. నెహ్రూ యువ కేంద్ర గుంటూరు వారి సౌజన్యముతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. ఆటల పోటీలలో 15 సంవత్సరాల పైబడిన వారి నుండి 29 సంవత్సరాల వయస్సు కలిగిన వారు అర్హులని ఆయన వివరించారు. ఆసక్తి కలిగిన యువతి యువకులు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకువచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని అనిల్ కుమార్ వివరించారు. వివరాలకు 8008094045,8886777767 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

వైకాపా నాయకులు లోకల్ శ్రీను టిప్పర్, ట్రాక్టర్లను సీజ్ చేసిన తహశిల్దార్

(వి న్యూస్ –మచిలీపట్నం): మచిలీపట్నంనకు చెందిన వైకాపా నాయకులు లోకల్ శ్రీనుకు చెందిన టిప్పర్, ట్రాక్టర్ను మచిలీపట్నం రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. ఇసుక డంప్ చేసి ట్రాక్టర్ల ద్వారా విక్రయిస్తున్నారనే ఆరోపణలపై రెవెన్యూ అధికారులు వాటిని సోమవారం సీజ్ చేశారు.

ఎంపి వర్గంవైపు లోకల్..!

వైకాపాలో ఉన్న లోకల్ శ్రీను ఇటీవల ఎంపి బాలశౌరి వర్గం వైపు మళ్లాడు. తెలుగుదేశం నుంచి వైకాపాలోకి వచ్చిన నాటి నుంచి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశాడు. నాయకుడు గెలిచినా ఆయనకు పదవి దక్కినా తనకు సముచిత స్థానం దక్కకపోవడం, ఎటువంటి ప్రాధాన్యత లేకపోవడంతో పాటు తనకు గుండె నొప్పి వచ్చినప్పుడు కనీసం నాయకుడుగాని ఆయన కుమారుడు గాని వచ్చి పరామర్శించిన పాపాన పోకపోవడంతో విసుగుచెందిన లోకల్ శ్రీను ఎంపి బాలశౌరి వైపు అడుగులు వేశాడని ఆయన అనుచరులు చెబుతున్నారు. దీంతో ఇది గిట్టని బాబులు లోకల్ శ్రీనుపై కక్ష తీర్చుకునే పనిలో పడ్డారని ఆయన అనుచరులు ఆరోపిస్తున్నారు. తొలుత నగరంలో కటిఫ్ఫ ఫ్లెక్సీలను చించేసి పైశాచిక ఆనందం పొందారని నేడు ట్రాక్టర్, టిప్పర్ సీజ్ చేసి జబ్బలు చరుచుకుంటున్నారని లోకల్ బాయ్స్ పేర్కొంటున్నారు. టిప్పర్ ఇసుకకు అన్ని బిల్లులు ఉన్నాయని ఇల్లు నిర్మించుకునే రోడ్డు పదడుగుల రోడ్డే కావడంతో ఆ రోడ్డులో ట్రాక్టర్ మాత్రమే వెళ్తుందని వారు చెబుతున్నారు. అయినా రెవెన్యూ అధికారులు బాబు ఆదేశాలతో దాడులు చేసి టిప్పర్, ట్రాక్టర్ సీజ్ చేశారని లోకల్ శ్రీను వర్గీయులు చెబుతున్నారు. తన దగ్గర ఉన్న వారు వెళ్లకుండా చూసుకోవాల్సింది పోయి వెళ్లిపోయినాక వేధింపులకు పాల్పడటం రాజకీయాల్లో సరైన పద్ధతి కాదని లోకల్ వర్గీయులు అభిప్రాయపడుతున్నారు. అమ్మ పెట్టదు అడుక్కు తిననివ్వదు అన్న చందాన ఉందని వారు వాపోతున్నారు. నగరంలో అనేక ప్రాంతాల్లో ఇసుక డంప్‌లు ఉన్నాయని, అనేక మంది ఇసుక విక్రయాలు చేస్తున్నారని వారందరిపై తహశిల్దార్‌గాని అధికారులు గాని చర్యలు చేపడతారా అని లోకల్ బాయ్స్ ప్రశ్నిస్తున్నారు. ఇక ఈ వివాదం ఎటువైపు దారితీస్తుందో వేచి చూడాల్సి ఉంది.

అసలైన సమాజ సేవకులు పారిశుద్ధ్య కార్మికులే

(వి న్యూస్ మోపిదేవి): అతి తక్కువ వేతనాలతో పనిచేస్తూ నిత్యం పరిసరాల శుభ్రత కోసం శ్రమిస్తూ సమాజంలో కీలక శ్రామికులుగా ఉన్న అసలైన సమాజసేవకులు పారిశుధ్య కార్మికులేనని స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొండూరు సురేష్ కుమార్ పేర్కొన్నారు . మోపిదేవి మండలం పెదప్రోలు పంచాయతీ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ట్రస్ట్ చైర్మన్ కొండూరు సురేష్ కుమార్ తన తండ్రి అన్నాజీరావు పుట్టిన రోజు సందర్భంగా నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో పారిశుధ్య కార్మికులు లేని పరిసరాలను ఊహించలేమన్నారు. పలు రకాల అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలను కాపాడటంలో పారిశుధ్య కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. సమాజంలో అత్యంత ప్రాధాన్య గల వ్యక్తులుగా వారిని గుర్తించి గౌరవించాలన్నారు. పెదప్రోలు సర్పంచి పోలిమెట్ల ఏసుబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి దేవరపల్లి సురేష్ బాబు, కార్యదర్శి మాధవేందర్రావు, మేడేపల్లి సుబ్బారావు ఇతర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నిర్దేశించిన సమయానికి రీసర్వేను పూర్తి చేయాలి

- రీసర్వేకు ముందు రైతులకు నోటీసులు ఇవ్వాలి - అధికారులతో జిల్లా కలెక్టర్

(వి న్యూస్ మచిలీపట్నం): రీసర్వే ప్రక్రియను నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని, రీసర్వేకు ముందు రైతులకు తప్పనిసరిగా నోటీసులు అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.

స్పందన సమావేశపు మందిరంలో మంగళవారం ఆయన జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ తో కలసి రీసర్వే ప్రక్రియ పురోగతిపై అధికారులతో మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేటగిరీ–1 కింద 17 గ్రామాలు, కేటగిరీ–2 కింద 83 గ్రామాల్లో ఫైనల్ ఆర్వోఆర్ ఇవ్వడం ద్వారా రీసర్వే ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. కేటగిరీ–3 కింద 61 గ్రామాలలో చేపట్టిన రీసర్వే ప్రక్రియ వివిధ దశల్లో కొనసాగుతుందని, ఇప్పటి వరకు పొందిన అనుభవంతో రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రీసర్వే చేసే ముందు సంబంధిత గ్రామంలో గ్రామ సభలు నిర్వహించడంతో పాటు ఆయా రైతులకు తప్పనిసరిగా నోటీసులు అందజేయాలని, హద్దులు చూపించాలని అధికారులకు సూచించారు. రైతులకు నోటీసులు ఇచ్చినట్లు రికార్డెడ్గా ఉండాలన్నారు. తక్కువ విస్తీర్ణం కలిగిన వాటికి 90 రోజులలోపు పూర్తి చేయాలన్నారు. రీసర్వే ప్రక్రియకు అవసరమైన సిబ్బందిని ఏ రెవెన్యూ డివిజన్కు సంబంధించిన వారిని అదే డివిజన్లో నియమించుకోవాలని, దీనికి ఆర్డీఓలు అథారిటీగా వ్యవహరిస్తారని, రెవెన్యూ డివిజన్ పరిధి దాటేవారికి జాయింట్ కలెక్టర్ నుండి అనుమతి పొందాలన్నారు. రీసర్వే ప్రక్రియ పూర్తయిన గ్రామాలలో భూహక్కు పత్రాల పంపిణీకి స్థానిక ఎమ్మెల్యేలతో మాట్లాడి పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. మొబైల్ మెజిస్ట్రేట్స్ వ్యవహరిస్తున్న డిప్యూటీ తహసీల్దార్లకు రీసర్వే ప్రక్రియలో వారు నిర్వర్తించవలసిన బాధ్యతలపై త్వరలో శిక్షణతో పాటు వర్క్ షాపులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ల అధికారులు ఐ.కిషోర్, పి. పద్మావతి, విజయ్కుమార్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

టాబ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డి ఎన్ ఆర్

(వి న్యూస్, కైకలూరు): భావితరాల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని డిజిటల్ టెక్నాలజీ తో చదువును అందించే వ్యవస్థకు ముఖ్యమంత్రి జగనన్న శ్రీకారం చుట్టారని. ఈ అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాల వైపు సాగిపోవాలని కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు(డి ఎన్ ఆర్) అన్నారు. ఈ మధ్యాహ్నం ముదినేపల్లి మండలంలో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు బై జ్యూస్ టాబ్స్హొపంపిణీ నిమిత్తం ముదినేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డి ఎన్ ఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ మేనమామ గా జగనన్న మీకు అందిస్తున్న సాయం విలువ కట్టలేనిదని అన్నారు. కేవలం పాఠ్యాంశాలు మాత్రమే ఉండేలా ప్రత్యేక టెక్నాలజీ తో రూపొందించిన టాబ్ ల మూలంగా ఏ విధమైన పెడత్రోవకు అవకాశం లేదని అన్నారు. రానున్న రోజుల్లో పూర్తిగా డిజిటల్ క్లాస్ రూమ్ ల దిశగా విద్యావ్యవస్థను జగనన్న నడిపించబోతున్నారని అన్నారు. మీరు మీ మీ ఇళ్ల కు వెళ్లి మీ జగన్ మావ ఇచ్చిన ట్యాబ్ లు ఆనందంగా చూపించి.. మేనమామ నూతన సంవత్సర కానుక ఇచ్చాడని చెప్పండి అని అన్నారు. ఈ సమయంలో విద్యార్థినీ విద్యార్థుల మనసుల్లో ఎలాగుందో చెప్పనా అంటూ " మావా మావా జగన్ మావా మీరంటే మాకెంతో ఇష్టం..

మావా మావా జగన్ మావా మీ పాలన మా అదృష్టం" అంటూ ఎమ్మెల్యే డి ఎన్ ఆర్ పాట రూపంలో పాడేసరికి విద్యార్థుల కేరింతలు. చప్పట్లు మిన్నంటాయి. అనంతరం మండలంలోని 18 గ్రామాలనుండి విచ్చేసిన విద్యార్థినీ విద్యార్థులకు ఎమ్మెల్యే డి ఎన్ ఆర్ చేతులమీదుగా ట్యాబ్స్ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలోఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య,మండల వైసిపి అధ్యక్షులు ఏసుబాబు, వైస్ ఎంపీపీ రాచూరి రాధా,మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు కరేటి గోవిందరాజులు, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు శీలం రామకృష్ణ, గ్రామ సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, నాయకులు కోమటి విష్ణువర్ధన్, ఈడే వెంకటేశ్వరరావు,గూడపాటి వరప్రసాద్,సాక్షి సాయిబాబా, బేతపూడి వెంకటరమణ, సోమా సత్యనారాయణ, ముత్యాల రాంబాబు,బేతు రాజా,రాచూరి కుమార్, దివి సతీష్,బోయిన అప్పన్న,ఎంపీడీఓ మల్లీశ్వరి,ఎంఈఓ దొడ్డా రామారావు, ఈఓఆర్డీ విజయసారధి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సి ఆర్ పిలు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అసలైన సమాజ సేవకులు పారిశుద్ధ్య కార్మికులే

(వి న్యూస్ మోపిదేవి): అతి తక్కువ వేతనాలతో పనిచేస్తూ నిత్యం పరిసరాల శుభ్రత కోసం శ్రమిస్తూ సమాజంలో కీలక శ్రామికులుగా ఉన్న అసలైన సమాజసేవకులు పారిశుధ్య కార్మికులేనని స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొండూరు సురేష్ కుమార్ పేర్కొన్నారు . మోపిదేవి మండలం పెదప్రోలు పంచాయతీ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ట్రస్ట్ చైర్మన్ కొండూరు సురేష్ కుమార్ తన తండ్రి అన్నాజీరావు పుట్టిన రోజు సందర్భంగా నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో పారిశుధ్య కార్మికులు లేని పరిసరాలను ఊహించలేమన్నారు. పలు రకాల అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలను కాపాడటంలో పారిశుధ్య కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. సమాజంలో అత్యంత ప్రాధాన్య గల వ్యక్తులుగా వారిని గుర్తించి గౌరవించాలన్నారు. పెదప్రోలు సర్పంచి పోలిమెట్ల ఏసుబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి దేవరపల్లి సురేష్ బాబు, కార్యదర్శి మాధవేందర్రావు, మేడేపల్లి సుబ్బారావు ఇతర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం ప్రచార సమితి అమరావతి ఆధ్వర్యంలో ఏడవ వారం యాచకులకు అన్న ప్రసాదం వితరణ

(వి న్యూస్ హనుమాన్ జంక్షన్): సమాచార హక్కు చట్టం ప్రచార సమితి అమరావతి హెల్పింగ్ హాండ్స్ కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం యాచకులకు, అనాధలకు మరియు వృద్ధులకు అన్నదాన వితరణ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం హనుమాన్ జంక్షన్ లో ఏడవ వారం లావు కృష్ణారావు వారి ఆర్థిక సౌజన్యంతో జంక్షన్ నాలుగు రోడ్లు వెంబడి తిరిగి యాచకులకు, అనాధలకు మరియు వృద్ధులకి ఒక్కొకరి వద్దకు వెళ్లి అన్న ప్రసాదం ప్యాకెట్లు వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు కోట సురేష్ మాట్లాడుతూ దాతల సహకారంతో ఈ అన్నదాన వితరణ కార్యక్రమం ప్రతివారం కొనసాగిస్తామని, ఇదే కాకుండా మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, ఇంకా చేస్తామని స.హ చట్టం 2005 పై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్.ఎన్.వి కిషోర్(బాబీ), లావు దినేష్ సాయి, సమితి సభ్యులు తిరుమల శెట్టి రవి, కాలి కిరణ్ బాబు, నూకల శ్రీకాంత్, కాంపాటి ప్రసాద్, ఆకుల రాము పాల్గొన్నారు.

స్కేటింగ్ క్రీడాకారిణి చైత్రదీపికను అభినందించిన జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు

(విన్యూస్, విజయవాడ): జాతీయ స్కేటింగ్ పోటీలలో విజయవాడ క్రీడాకారిని చైత్ర దీపిక శనివారం బెంగళూరులో జరిగిన ఫెయిర్ స్కేటింగ్ పోటీలలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిగోల్డ్ మెడల్ క్వైవసం చేసుకున్న ది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు మంగళవారం తన కార్యలయం లో చైత్ర దీపికను అభినందించారు.

సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ చైత్ర ను ఆదర్శంగా తీసుకుని యువత విద్యతోపాటు క్రీడల్లో రాణించి జాతీయ అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొని దేశానికి రాష్ట్రానికి పన్నె తేవాలని అన్నారు.

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279